


# రేపటి-అసమర్థుడు

ఎ. ఉదయ భాస్కరరావు

**ఆ రోజు దీపావళి. పిల్లలకి ఎంతో ఇష్టమైన పండుగ. ప్రతి పిల్లవాడూ నెల రోజుల ముందు నుండీ ఎదురుచూసే పండుగ. కలలు కనే పండుగ.**

**లేచింది మొదలు పడుకోబోయే వరకూ దీపావళి గురించే ఆలోచనలు, కబుర్లు. పండుగరోజు వచ్చేంత వరకూ పిల్లలకు ప్రతి రోజు పండుగే.**

అలాంటి వెలుగు నవ్వుల కేరింతల పండుగరోజు ఆ యింటి బయట అరుగుమీద స్తంభానికి ఆనుకుని కూర్చుని ఏడుపు మొఖంతో దుఃఖాన్ని దిగమింగుకుంటూ తండ్రి కోసం ఎదురుచూస్తున్నాడు సుధాకర్. ఆ యింటి నిండా బంధుజనమే. అయినా ఎవ్వరూ వాడిని పట్టించుకోవటం లేదు. పలకరించడం లేదు. ఎవరి ఆనందంలో వాళ్లున్నారు. ఎవరి హడావుడిలో వాళ్ళున్నారు.

మిగిలిన పిల్లలు ఒక్కొక్క సామానూ కాల్చుకుంటూ నవ్వుతూ కేరింతలు కొడుతున్నారు. వాళ్ళ కేరింతలు చూసి వాళ్ళ తల్లిదండ్రులు పరవశించిపోతున్నారు.

తాతయ్య, నానమ్మ, బాబాయిలు, పిన్నమ్మలు, అత్తయ్యలు, మామయ్యా, తన ఈడు పిల్లలు ఇంతమంది అక్కడున్నా ఒక్కరికీ సుధాకర్ పరిస్థితి అక్కరలేకపోయింది. వాడి దీన అవస్థ ఎవరినీ ఆకట్టుకోలేకపోయింది. వాడనే వాడు ఆ ఇంట్లో, ఇప్పుడు అక్కడ వున్నాడన్న స్పృహే ఎవరికీ లేదు.

అందర్నీ చూస్తూ పొంగి వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ తండ్రి కోసం ఎదురు చూస్తున్నాడు సుధాకర్.

ఆ రోజు ఆదివారం. 'సరిగ్గా వచ్చే ఆదివారమే దీపావళి' అప్పటికి సుధాకర్ ఎన్నిసార్లు ఆ మాట అనుకున్నాడో లెక్కలేదు. సుధాకర్ తాతగారు క్రితం రోజే దీపావళి సామానులు కొనటంవల్ల ఆ యింట్లో పిల్లలందరికీ దీపావళి హడావుడి నిన్నటి నుండే మొదలైపోయింది.

సుబ్బారావుగార్కి ముగ్గురు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. పెద్దవాడు రామారావు, రెండోవాడు కృష్ణారావు. వీళ్ళిద్దరికీ పెళ్ళిళ్ళు అయినాయి. పెద్దవాడి కొడుకు సుధాకర్, కృష్ణారావు కొడుకు ప్రమోద్. మూడో అబ్బాయి మోహనరావు తొమ్మిదో తరగతి చదువుతున్నాడు.

అమ్మాయిల్లో పెద్దమ్మాయి సుగుణకు పెళ్ళి అయింది. ఆమెకు ఒక అమ్మాయి. పేరు లక్ష్మి. తరవాత అమ్మాయి వాసంతి, ఏడవ తరగతి చదువుతున్నది. సుగుణ దీపావళికి నిన్ననే ఇక్కడకు పిల్లను తీసుకుని వచ్చింది.

సుధాకర్ తల్లి అనసూయ రెండు నెలల క్రితం డెలివరీకి పుట్టింటికెళ్ళింది.

సుధాకర్ తండ్రి రామారావు ఓ ప్రయివేటు కంపెనీలో గుమాస్తా ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి కవిత్వం రాసే అలవాటుంది. ఉద్యోగం ఏం చేస్తాడో తెలియదుకానీ మిగిలిన సమయమంతా కవులతోనూ, మీటింగుల తోనూ, పుస్తకాలతోనూ గడుపుతుంటాడు. మిగిలిన రోజుల్లో ఆఫీసు ఐదుగంటలకి అయి పోయినా ఇంటికి చేరేసరికి రాత్రి పది అవు తుంది. ఇక సెలవు రోజొస్తే అసలు ఇంటి దగ్గర కనిపించడు.

రెండోవాడు కృష్ణారావు ఓ ప్రయివేటు స్కూల్లో టీచర్. అతని భార్య పేరు రమ. ఇక అల్లుడు కుమార్ మున్సిపాలిటీలో ఉద్యోగం.

ఆ ఇంట్లో సుధాకర్ బాబాయ్, మోహన్ రావు, అత్తయ్య వాసంతిలదే మిగిలిన ముగ్గురి పిల్లలమీద అథారిటీ. ఎందుకంటే ఆ యిద్దరూ పెద్దవాళ్ళు అవ్వడమే కాకుండా ఆ యింటి యజమాని కొడుకు కూతురు అవటం కూడా. వాళ్ళు ఏం చెబితే అదే సుధాకర్, ప్రమోద్, లక్ష్మి వినాలి. సుధాకర్, ప్రమోద్ ఏడేళ్ళవాళ్ళు. లక్ష్మికి ఆరు.

వాళ్ళ మధ్య ఏదైనా గొడవలు, పేచీలు వస్తే ప్రమోద్ వెనుక వాళ్ళ అమ్మ నాన్న పరు గెత్తుకొస్తారు. లక్ష్మి వెనుక వాళ్ళమ్మా నాన్నా వుంటారు.

కానీ సుధాకర్ విషయమే వేరైపోయింది. రామారావు ఎక్కువగా ఇంటివద్దే వుండడు. వున్న కొద్దిసేపూ పుస్తకాలూ, కవిత్వం అంటూ అతని గొడవలో అతదుంటాడు. ఒకవేళ పెళ్ళాం, పిల్లాడు ఇంట్లో సంగతులేమైనా చెప్పబోతే వినేసి ఊరుకుంటాడు. ఆ విధంగా పెద్దవాళ్ళలో అనసూయకు, పిల్లలతో సుధా కర్‌కు విలువ లేకుండా పోయింది. తన కొడు కుని తక్కువచేసి ఏడిపిస్తారని అనసూయ బాధ పడినా ఏం చెయ్యలేక తన కొడుకునీ వాళ్ళ దగ్గరకు పోవద్దని చెప్పేది. తండ్రి పట్టించు కోకపోవటం తల్లి అశక్తురాలవటం కూడా సుధాకర్‌ని ఇంకా దిగజార్చింది. తను ఉన్న ప్పుడే తన కొడుకుని తక్కువ చేసి ఏడిపిస్తారని, మొగుడు ఉన్నా పట్టించుకోడని తెలిసి అన సూయ సుధాకర్‌ని వాడి మానాన వాడిని వదిలేసి పుట్టింటికి వెళ్ళిపోయింది.


## ఇంటింటి పజ్యాలు

ఆరుద్ర



### శ్రోతలు కోరని రికార్డులు

పక్క వీధి పెళ్ళి పందిట్లో పాడు పాడు
లౌడ్‌స్పీకరు
పచ్చని శుభకార్యం కన్న పనికట్టుకు
ఎవ్వరూ పీకరు
నీకు తలనొప్పిగా ఉన్నప్పుడు పెట్ట
డం పాడియో?



నీ పొరుగింటివాళ్ళు ఇంత బిగ్గరగా
రేడియో!
నువ్వే ఎలక్ట్రికల్ ఇంజనీరువైతే
ఉండదులే ఈ పిచ్చి
నవ్వుతూ వెళ్ళి ఆప్పేయ్యొచ్చు ఊరం
తటి మెయిన్
మెయిన్‌స్విచ్చి

సుధాకర్ ఒంటరివాడు, వాడిని ఏమన్నా ఎవరూ రారు అన్న ముద్రపడి మిగిలిన పిల్ల లకు వాడు బాగా లోకువ అయిపోయాడు.

ఆటల్లో, పాటల్లో, సరదాల్లో, సరసాల్లో సుధాకర్ ఒక్కడూ ఒకడు. మిగిలిన అందరూ ఒకటిగా విడిపోతారు. అందరూ కలిసి సుధా కర్‌ని ఏడిపించి ఆనందిస్తారు.

సుధాకర్‌కి మిగిలిన పిల్లలకి ఏర్పడ్డ ఈ యెడమ వాడిలో చొరవను, ధైర్యాన్ని చంపేస్తే పుట్టింటికి పోయిన తల్లి, దగ్గరే వున్నా ఏమీ పట్టించుకోని తండ్రి వాడిలో ఒంటరితనానికి ఒక అయోమయ అవస్థకి జీవం పోశారు.

అలా వాడు నోరుండీ మూగవాడిగా, కళ్ళుండీ గుడ్డివాడిగా, చెవులుండీ చెవిటి వాడుగా, కాళ్ళూ చేతులూ వుండీ అవిటి వాడుగా మారిపోతున్నాడు.

దీపావళి సామాన్లు చూసి వాడు ఎంతో సంతోషపడిపోయాడు. అందులో తనకేమి ఇస్తారో ఊహించుకుని మురిసిపోతున్నాడు. వాటిని కాలుస్తూ తను పొందే ఆనందం, తన్మ యత్వం గురించి తల్చుకుని ఉప్పొంగి పోతున్నాడు.

ప్రతిరోజు ఉదయం లేవగానే పిల్లలందరూ సామాన్ల దగ్గరికి పోయి వాటిలో ఎవరెవరు ఏమేం కాలుస్తారో, ఎలా కాలుస్తారో చెప్పు కుంటూ ఆనందపడుతుంటే సుధాకర్ మాత్రం తనలో తనే ఊహించుకొని సంబరపడి పోతున్నాడు.

వాడితో ఎవరూ ఆనందం పంచుకోరు. వాడు చెప్పబోయినా ఎవరూ పట్టించుకోరు. వాడి నాన్నలాగే తేలికచేసి మాట్లాడతారు.


రోజూ స్కూళ్ళకి వెళ్ళేముందు దీపావళి సామాన్లు చేటల్లో, పళ్ళాల్లో పెట్టి ఎండలో పెట్టడం. మధ్యలో ఇంటికి వచ్చినప్పుడు నీడ వస్తే ఎండలోకి మార్చడం సాయంత్రం ఇంట్లోకి తెచ్చెయ్యటం. ఇదీ దినచర్య.

సుధాకర్ మిగిలిన పిల్లలు ఇచ్చిన పళ్ళెమో చేటో, వాళ్ళు చెప్పినచోట పెట్టడం, వాళ్ళు చెప్పిన టైంకి మళ్ళీ ఇంట్లో పెట్టడం చేస్తు న్నాడు. వాడు స్వంతంగా ఏదైనా చెయ్యబోతే వాడిమీద పడి 'ఇలా అయితే నీకసలు ఏ పళ్ళెం ఇవ్వం' అని బెదిరిస్తారు. దాంతో వాళ్ళు చెప్పింది చెయ్యటం అలవాటు చేసుకున్నాడు.

వాడికి ఆ యింట్లో భోజనం ఎవరు పెడతారో ఎప్పుడు పెడతారో వాడికే తెలి యదు. ఎవరి పిల్లలకి వాళ్ళు పెట్టుకుంటారు. వాడి నాయనమ్మ ఏం పెడితే అదే వాడు తిన టం. వాడి కంచంలో వేసిన కూర మిగిలిన పిల్లలు తినేస్తుంటే వాడు అడగలేదు, ఎవరూ మాట్లాడరు.

ఆదివారం వచ్చేసింది. ఆ రోజే దీపావళి ఇక ఆ సామాన్లు ఎండలో పెట్టి రోజంగా కాపలా కాయటమే పిల్లల పని. సుధాకర్ వాళ్ళు ఏం చెబితే అదే చేస్తున్నాడు. లేకపోతే రానీయరేమో, వాళ్ళతో వుండనీయరేమో అన్న భయం వాడిలో ఉన్నది.

మధ్యాహ్నం మూడు గంటలకి తాతయ్య సామాన్లన్నీ ఇంట్లోకి తెచ్చెయ్యమన్నారు.



## రజనీ పవరెంత?

రజనీకాంత్ మాటంటే ఆయన అభిమానులకు వేదవాక్కంటూ వున్న ప్రచార మంతా ఉత్తుత్తిదేనని తేలిపోయింది. తన చిత్రం 'బాబా'ని విమర్శించి పలు సినిమాహాళ్ళల్లో ఆ చిత్రాన్ని అడ్డుకున్న పి.ఎం.కె.పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని ఆయన బహిరంగంగా ప్రకటనలివ్వడంతో ఆ పార్టీ సంగతి ఇక అంతేనని రాజకీయ పరిశీలకులు ఊహించారు. అయితే ఆ పార్టీ పోటీ చేసిన ఆరు స్థానాల్లో ఒక్కటంటే ఒక్కదానిలో కూడా రజనీ ప్రభావం పని చేయలేకపోయింది.

పిల్లలకు సామాన్లు పంచిపెడతానన్నారు. ఇక ఒకటే హడావిడి. ఎండలో వున్న సామాన్లు లబలబలాడుతూ ఇంట్లోకి తెచ్చారు. అందరికీ ఒకటే ఆతృత ఏం ఇస్తారు అని.

సామాన్లు మధ్యలో పెట్టుకొని పిల్లలందర్నీ చుట్టూ కూర్చోమన్నారు తాతయ్య. అందరూ చుట్టూ కూర్చున్నారు.

మొదట మోహనరావుకి తర్వాత వాసంతికి వాళ్ళు అడిగినవి ఇచ్చేశారు. తర్వాత ప్రమోద్‌కి వాళ్ళ అమ్మ వెనుక ఉండి కావాల్సినవి ఇప్పించింది. లక్ష్మికి కుమార్ తనే తీసుకుని ఇచ్చాడు.

తరవాత వంతు సుధాకర్‌కి వచ్చింది. "నీకేం సామాన్లు లేవురా, మీ నాయన డబ్బులేం ఇవ్వలేదు" అన్న తాతయ్య మాటలు సుధాకర్‌ను బిక్కమొఖం వేయించాయి. అందరికేసీ చూశాడు. మిగిలిన పిల్లలు 'ఏ ఏ సుద్దిగాడికి ఏం లేవు" అంటూ అరిచారు.

సుధాకర్‌కి ఆ సంఘటననెలా ఎదుర్కోవాలో తెలియలేదు. ఏడుపు ముంచుకొచ్చింది. లేచాడు. చుట్టూ చూశాడు, నాన్న ఏమైనా కనబడతారేమోనని. రామారావు ఆ మధ్యాహ్నం అసలు భోజనానికే రాలేదు. ఏడుస్తూనే వీధిలోకి వచ్చి నుంచున్నాడు. నాన్న వస్తారేమో జరిగింది చెబుదామని.

లోపల తాతయ్య మిగిలిన సామాన్లను పెద్దవాళ్ళకు ఇచ్చేయటం సుధాకర్‌కి తెలుస్తోంది.

ఇక పిల్లలు ఎవరి సామాన్లు వాళ్ళు పళ్లాల్లో పెట్టుకుని ఒకచోట చేరి ఒకటే కబుర్లు. ముందు ఏది కాల్చాలో, తర్వాత ఏదో, చివరికి ఏదో, కొన్ని మరుసటి రోజుకని, కొన్ని ఈ వారం అంతా అని కబుర్లు చెప్పుకోవటమే చెప్పుకోవటం.

బయట సుధాకర్ నాన్నకోసం ఎదురు చూస్తూనే వున్నాడు ఏడుస్తూ. ఏ క్షణంలోనన్నా వస్తే ఆ క్షణమే తనకీ సామాన్లు వస్తాయి. తనూ వాళ్ళతోపాటు కలిసి కబుర్లు చెప్పుకో వచ్చు అని.

చీకటి పడంగానే పిల్లలు ఒక్కొక్కళ్ళే సామాన్లతో రెడీ అయిపోయారు. ఒక్కొక్కరూ ఒక్కో చోట అరుగుమీద పెట్టుకొని చేతుల్లో కొన్ని పట్టుకున్నారు.

పెద్దాళ్ళ అనుమతి కాంగానే ఇక దీపావళి టపాసులు వెలగటం మొదలైంది. పిల్లలూ పెద్దలూ అందరూ టపాసులు కాల్చడంలో మునిగిపోయారు.

← ← ←

8.30 అవుతుండగా రామారావు వచ్చాడు. బయట సుధాకర్ కనబడక చుట్టూ చూశాడు. అరుగుమీద స్తంభానికి ఆనుకుని కూర్చుని కనిపించాడు.

తండ్రిని చూడంగానే సుధాకర్‌కు ఆపుకున్న దుఃఖం కట్టలు తెంచుకుంది. "ఏరా ఇక్కడ కూర్చున్నావే? సామాన్లు కాల్చేశావా?"

"నాకు తాతయ్య ఏం ఇవ్వలేదు" జలజలా కన్నీళ్ళు బుగ్గల మీదుగా చొక్కామీద పడ్డాయి.

రామారావు వెంటనే బజారెళ్ళి ఏవో కొన్ని సామాన్లు కొనుక్కొచ్చి సుధాకర్‌కి ఇచ్చాడు.

సుధాకర్ దగ్గర సామాన్లు చూసి పిల్లలందరూ వాడి చుట్టూ చేరారు. "రారా కాల్చుకుందాం" అంటూ వాడినీ వాళ్ళల్లో కలుపుకున్నారు.

సుధాకర్‌పట్ల తల్లిదండ్రుల వైఖరి ఇలాగే కొనసాగితే వీడే రేపటి సమాజంలో అసమర్థుడు, నోరులేనివాడు, ఒంటరివాడు, పిరికివాడు, పిచ్చివాడు. ←


చదవండి! చదివించండి!!

ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

జూన్ 2004 సంచిక

విజ్ఞాన వినోదాల విపంచిక

